వేమన ఆర్ట్ థియేటర్స్ గుంటూరు వారి

# కసాగు

## ఏ లెక్కకూ అందనిది

దర్శకత్వం : వేముల మోహనరావు

రచన : నెమలికంటి వెంకటరమణ



# క.సా.గు

(సాంఘిక నాటిక)

రచన :

నెమలికంటి
డోర్.నెం. 16-22-104,
మాచిరాజు వారి వీధి, పాతగుంటూరు,
గుంటూరు - 522001
సెల్: 93476 44672

పాత్రలు

1. ధర్మారావు
2. మాధవ
3. పూర్ణ
4. శశి
5. ప్రతీక

దర్శకత్వం :

వేముల మోహనరావు
4-15-122/7/1
9వ లైను, భారత్‌పేట
గుంటూరు - 522002
సెల్ : 9441021808

## వేమన ఆర్ట్ థియేటర్స్,

## గుంటూరు

వేమన ఆర్ట్ థియేటర్స్, గుంటూరు

# క.సా.గు

(సాంఘిక నాటిక)

రచన : నెమలికంటి

దర్శకత్వం : వేముల మోహనరావు

## కథా సంగ్రహం

ఓ ఎయిడెడ్ స్కూల్‌లో లెక్కల మాష్టారుగా రిటైర్డ్ అయిన ఓ సాధారణ వ్యక్తి. ఏకైక కూతురు ప్రతీక. ఇంజనీరింగ్ స్టూడెంట్. బావమరిది మాధవ. ఓ సాధారణ లాయర్. నిజాయితీకి బావగారైన ధర్మారావుకు సరైన జోడి. పూర్ణ మాష్టారి కుటుంబానికి సన్నిహితుడు. ప్రత్యేకించి ధర్మారావుగారి శిష్యుడు. ధర్మారావు, మాధవలకు పూర్ణ ఏమాత్రం తీసిపోడు. డిగ్రీ కంప్లీట్ చేసి ఉద్యోగాల కోసం పల్లెటూరి నుంచి పట్నానికి వలస వచ్చిన ఓ నిరుద్యోగి.

పూర్ణ వయసు రీత్యా యువకుడైనా తన స్థితి గతులు బేరీజు వేసుకొని తన ప్రేమను బైటికి వ్యక్తంచేయలేక తనకు తాను జీవితాన్ని బలిచేసుకునే యువకుడికి – ప్రతీక.

మాధవ 'లా' చదివి వచ్చిన కేసులు అన్నిటిని ఒప్పుకొని రెండు చేతులా సంపాదనలో మనస్శాంతి లేదని, నిజమైన కేసుల్లో తనకు నచ్చిన కేసుల కోసం ఆర్థిక విషయాన్ని కూడా పక్కన పెట్టే నిజమైన న్యాయవాదికి – ప్రతీక.

ధర్మారావు చేసింది లెక్కల మాష్టారుగా అయినా సమాజాన్ని క్షుణ్ణంగా భాగించి, తన ఆర్థిక స్తోమత సహకరించకపోయినా ఉన్న ఒక్కగానొక్క కూతురు ఉజ్వల భవిష్యత్ ఇవ్వాల్సిన బాధ్యత తండ్రిగా తనపై ఉందని ఎన్నో ఒడుదుడుకులకు తట్టుకొంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న సాధారణ సగటు మనిషికి – ప్రతీక.

ప్రతీక హయ్యర్ ఎడ్యుకేషన్‌లో హయ్యర్ కల్చర్ అని సంస్కృతీ సంప్రదాయాలని దాటి, పాశ్చాత్య నాగరికత పట్ల ఆకర్షితురాలై అటు పోలేక, ఇటు కాదనలేక సంఘర్షణకు లోనై తప్పటడుగులతో జీవితాన్ని అర్థాంతరంగా ముగించుకునే నేటి యువతీ, యువకులకు ప్రతీకే – ప్రతీక.

వేమన ఆర్ట్ థియేటర్స్, గుంటూరు

# క.సా.గు

(సాంఘిక నాటిక)

రచన : నెమలికంటి

దర్శకత్వం : వేముల మోహనరావు

## కథా సారాంశం

స్వసాంప్రదాయాల్ని, సంస్కృతిని మరిచి నేటి యువతరం పాశ్చాత్య నాగరికత పట్ల ఆకర్షితులై, పుట్టి పెరిగిన జన్మభూమిని ఖర్మకి వదిలి, కరన్సీలకు విదేశాలకు వలసలై, కని, పెంచి, పెద్ద చేసి తమకు అండగా నిలుస్తారనుకున్న తల్లిదండ్రుల ఆశలు అడియాసలయ్యేలా ప్రేమ పంజరాల్లో బందీలై సహజమైన వయసు ఉద్రేకాలకు లోనై, విలాసవంతమైన జీవితాలకి అలవాటయ్యో, ఆ సంపాదనల పరుగు, పందెంలో బిజియై, ఆత్మీయతలకు, అనురాగాలకు దూరమై, ఏ ప్రేమకై ఏకమయ్యారో అదే ప్రేమను సైతం అవహేళన చేసి మరో,మరో వ్యక్తులపై పాత ఒక రోతగా, కొత్త ఒక ఉన్మాద చర్యలకు ప్రభావితులయ్యేలా దారి తీసే కారణాలను అన్వేషించి ఓ సరిసంఖ్యతో గుణించి చక్కని జవాబు చెప్పటానికి చేసే చిరు ప్రయత్నమే మా ఈ క.సా.గు.

ధర్మారావు కుటుంబమే ఈ క.సా.గుకు వేదిక.

# 1.వ సీన్

(అది ధర్మారావుగారి ఇల్లు. ఓ ఎయిడెడ్ స్కూల్లో లెక్కల మాస్టారుగా చేసి రిటైర్ అయినారు. ఇంటి వాతావరణం చాలా సాదాసీదాగా ఉంటుంది.హాల్లో పేపర్ చదువుతుంటాడు మాధవ. ధర్మారావు బాత్‌రూమ్‌లోంచి రూమ్‌లోకి వెళుతూ.!)

ధ : మాధవా నీ స్నానం అయిందా.! (ప్రతిక బాత్‌రూమ్‌లోకి వెళుతుంటుంది)

మా : అయింది బావగారూ.!

ధ : అంటే.! నేనే లేటయ్యానన్నమాట. ప్రతీక...

మా : స్నానానికి వెళుతుంది.

ధ : నేనే లేటనుకున్నాను.

మా : రాత్రి చాలాసేపుమేలుకొని ఉన్నట్లున్నారు బావగారూ.!

ధ : ఏం లేదు మాధవా.! కృష్ణాష్టమి అంటే మీ అక్కకు ఎంత ఇష్టమైన పండుగో.. పెళ్ళయిన దగ్గరనుంచి ముగ్గులతో అడుగుల ముద్రలు వేస్తుండేది. ఉదయం ఆరింటికల్లా గుడికి వెళ్ళాలనేది. నేను ఐదున్నరకే రెడీ అయి వుండేవాణ్ణోయ్.! గుళ్ళోకూడా చిన్న చిన్న మగపిల్లలు కనబడితే ఎత్తుకొని గుడంతా తిరిగేది.! అప్పుడప్పుడూ నా బుజాలమీద కూడా ఎక్కించేదనుకో..! తిరిగి ఆ మగపిల్లల్ని వాళ్ళ తల్లిదండ్రులు తీసుకెళుతుంటే తనకే కాదు నాకూ ఎంతో బాధేసేది. అవన్నీ గుర్తొచ్చి...!

మా : ఒక్క ఈ పండుగనేముంది బావగారూ..! రంజాన్, క్రిస్మస్ అలానే చేస్తుందిగా.!

ధ : ఈ కృష్ణాష్టమినే ఎందుకు బాగా చేసేదో తెలుసా.! బుల్లిబుల్లి అడుగులువేస్తూ కృష్ణుడు ఇంట్లోకి వస్తాడని.

మా : అవును బావగారూ.! నన్నూ చిన్నప్పుడు చూసేది.

ధ : కానీ తన ఆలోచనలను భగవంతుడు ఎలా మార్చాడో చూడవోయ్.!

మా : మీ భాషలో చెప్పాలంటే + ను - చేశాడు.

ధ : అనుకున్నవే జరగాలనేముంది. దరహాసినిని ఇచ్చాడు. చిన్నప్పుడు ప్రతీక చేతకూడా కృష్ణుడి వేషం వేయించి ముద్రలు వేసిన ఆ అడుగుల్లో నడిపిస్తూ ఆనందపడేది. ఇంటికి వచ్చే గెస్టులు ఎక్కువై పిండివంటల హడావిడిలో తనుంటే ఆ పని నాకు అప్పచెప్పేది. వంటకాదు మాధవా.! కృష్ణుణ్ణి నడిపించటం. నిజంగా ఆ సమయంలో ప్రతీకలో నేను ఆడపిల్లని చూడలేదు. ఓ చిన్ని కృష్ణుణ్ణే చూశా.!

మా : మా అక్క అలానే అడ్జెస్ట్ అయిందిలేండి.!

ధ : నాకు మాత్రం ఆడపిల్లలంటేనే ఇష్టం. తల్లిదండ్రుల కష్టసుఖాల్లో మగపిల్లలకంటే ఆడపిల్లలే త్వరగా పాలుపంచుకుంటారని. ఉదయాన్నే అదన్నా లేచి గుడికెళ్ళి రావాల్సింది.

మా : నేనొచ్చేసరికి 11 గంటలు దాటుతుంది. పాపం చాలాసేపు చదువుకుంటున్నట్లుంది. ఇకచాల్లే పడుకోవే అంటే అప్పుడు తనరూమ్‌లో లైట్లు ఆఫ్ చేసింది.

ధ : దాని ఎయిమ్ అంతా ఫస్ట్ ర్యాంకే.! వీడింకా రాలేదా.! (రూమ్‌లోకి వెళతాడు. బైటనుండి పూర్ణ వస్తూ)

పూ : నమస్కారం గురూజీ.! గుడ్‌మార్నింగ్‌సార్.

ధ : నిండు నూరేళ్ళురా..! ఏరా నువ్వన్నా గుడికెళ్ళొచ్చావా.!

మా : ఏరా నువ్వు లేట్‌గా వచ్చావ్. పండగ కదా దేవుడికి హారతిచ్చి టిఫెన్ చేద్దామన్నారు బావగారు. అదిగో ఇప్పుడు రెడీ అయింది మేడంగారు. (ప్రతీక బాత్‌రూమ్‌లోంచి సెల్ మాట్లాడుతూ రూమ్‌లోకి వెళుతుంది)

పూ : ఏయ్ ప్రీతి సెల్ ఓసారి ఇచ్చి వెళ్ళవా.!

ప్ర : నేనివ్వను.

పూ : నీసెల్ ఏదో అడిగినట్లు ఏంటి? మళ్ళా ఇస్తాలే. కొన్ని ఇంపార్టెంట్ నెంబర్లు ఉన్నాయి.

ప్ర : అయితే ఓ.కె. టూమినిట్స్ (లోపలికి వెళుతుంది. ధర్మారావు చొక్కా వేసుకొని బైటికొస్తూ)

ధ : ఏరా నువ్వన్నా గుడికి వెళ్ళొచ్చావా.!

పూ : లేటయిందని బైటనుంచే ఓ సెల్యూట్ చేశా కృష్ణారావుగారికి.

ధ : అదేంటిరా.!

పూ : మరి రోడ్డుమీద సాష్టాంగ నమస్కారం చేస్తే వచ్చే వెహికల్స్ నల్లిని నలిపినట్లు నలిపేస్తాయ్ నా బాడీని.

ధ : రేయ్.! పండగపూట ఏంటా మాటలు. (కిచెన్‌లోకి వెళతాడు)

పూ : వాస్తవం సార్.! నేనేనయం బైక్ పక్కన పెట్టి బయటనుంచే నమస్కరించా.! కొంతమంది విన్యాసాలు చూడాలిసార్. సెల్‌మాట్లాడుతూనే బాయ్ చెప్పేస్తుంటారు. (ఈ విన్యాసాల్లో రూమ్‌లోంచి వచ్చిన ప్రతీక సెల్ పూర్ణచేతిలో పడేస్తుంది.)

ధ : (లోపలినుంచి) అమ్మా పూజకన్నీ సిద్ధం చేశావా.!

ప్ర : రాత్రే సద్దేశా నాన్నగారూ.! క్షణాల్లో పూజ అయిపోతుందిగా.! ఆఫ్టర్ టిఫెన్ బ్రేక్. (లోపలికి వెళుతుంది.)

పూ : ఏంటిసార్ పండగ స్పెషల్.

మా : ప్రీతినే అడగకపోయావ్.!

పూ : ఏం చేసినా ఓకేసార్.

మా : అవున్రా ఇలా ఎన్నాళ్ళు బ్రహ్మచారిగా వుంటావ్. పెళ్ళి చేసుకోవచ్చుగా.!

పూ : సరైన ఉద్యోగం లేకుండా పెళ్ళేంటిసార్. పైగా మనల్ని అర్థం చేసుకునేవాళ్ళు రావాలి. ఆదేవుడు ఎలా కరుణిస్తాడో.! (పూజగదిలోంచి ధర్మారావు పూర్ణా అని పిలుస్తాడు) పిలిచినట్లున్నారు.

మా : దేవుడు కాదు. మీ గురువుగారు.

పూ : ఆయనే నా ప్రత్యక్ష దైవం.

ధ : (లోపలినుంచి ధర్మారావు) మాధవా లోపలికి రండ్రా హారతి తీసుకుందురు.

పూ : వంటగదిలోకి అడుగుపెడితే కాళ్ళు విరగ్గొడతా అంది గురూజీ.!

ధ : (బైటికొస్తూ) అవునా.! అమ్మా ప్రతీకా హారతిలా పట్రా. ముగ్గురం ఇక్కడే ఉన్నాం.!

ప్ర : వస్తున్నా నాన్నగారూ.! (హారతి పళ్ళెంతో బయటికి వస్తుంది. ముగ్గురూ హారతి అందుకుంటారు)

ధ : ఏంటమ్మా వీడికేదో దేహశుద్ధి చేస్తానన్నావట.

ప్ర : పెట్టిన వస్తువు పెట్టినచోట వుండనివ్వడు. నిన్న కాఫీలో మావయ్యకి పంచదారబదులు ఉప్పేశా.!

ధ : (పూర్ణని చూస్తూ) ఏరా.!

పూ : పొరపాటైంది తల్లీ.! ఇకనుంచి నువ్వే కిచెన్ ఇన్‌ఛార్జి.

మా : టిఫెన్ ఏమన్నా పెడతావా.! లేటయిందని ఏకంగా భోజనమేనా.!

ప్ర : ఫైవ్ మనిట్స్. టీవీలో ప్రోగ్రామ్ చూస్తుండండి. (ప్రతీక సెల్ మోగుతుంది.) ఆ ఆడిటోరియంకి వచ్చేస్తా.!

(ధర్మారావు, మాధవలు టీవిలో ప్రోగ్రామ్ చూస్తుంటారు. ఛానల్స్ మారుస్తుంటాడు పూర్ణ.)

ధ : ఏ ఛానల్ మార్చినా భక్తి సినిమాలు, భక్తి పాటలే వస్తున్నాయ్.! భక్తి ఛానెల్ అవసరంలేదురా ఇక.

పూ : పండగ కద గురూజీ!

ధ : పండగరోజే దేవుడు గుర్తొస్తాడనమాట. అసలీమధ్య .! ప్రతీకా..! (ప్రతీక బైటికొస్తుంది) ఈమధ్య కరాగ్రే వసతే లక్ష్మీ చదువుతున్నట్లే లేదమ్మా.!

ప్ర : అంటే లేచేసరికి లేటవుతుంది నాన్నగారూ.!

ధ : ఏలేటైనా నిద్రలేవగానే తప్పనిసరిగా చదవాల్సిందే.! ఏది ఓసారి....

ప్ర : కరాగ్రే వసతే లక్ష్మీ - కరమధ్యే సరస్వతి - కరమూలే.. కరమూలే....

ధ : కరమూలే స్థితా గౌరీ, ప్రభాతే కర దర్శనం. ఏంటమ్మా చిన్నప్పటినుంచి నేర్పిన ఇదే మర్చిపోతే ఇంకెన్ని విషయాలు విస్మరిస్తున్నావో..! (టీవీలో సినిమా పాట వస్తుంటుంది. "తిరు తిరుగణనాధ తితితిథై." నెక్స్ట్ సినిమా పాట కంటెన్యూ అవుతుంది.) ఏంట్రా అన్నమాచార్య కీర్తనే మారిందేరా.!

ప్ర : 100 పర్సెంట్ లవ్ సినిమాలోది నాన్నా.!

ధ : ఇవిమాత్రం బానే గుర్తుంటాయ్.! ఈలవ్‌లో 100 %, 50%, 25%. ఏం సినిమా పేర్లురా ఇవి. జనం ఇవి చూసి ఏం నేర్చుకోవాలట. నువ్వు కాలేజీకి రెడీ అవ్వు.! నేను బైటికెళ్ళొస్తా.! నువ్వు టీవీ కట్టెయ్‌రా.!

**(లైట్స్‌ఆఫ్)**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1959**

* * *